

ధన్వంతరి శతకం

- ఆచార్య తాడేపల్లి పతంజలి

విశ్వ కరోనాశాంతికి ధన్వంతరీ పద్య యాగం (16-03-2020)

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

1

శ్రీలు పొంగిన దేశముల్ మూలమేదొ

తెలియక కరోన దెబ్బకు తికమకలను

పొందుచున్నవి ; కాపాడు పుణ్యపురుష!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

2.

శ్వాస సంబంధ బాధల శాస్త్రగని:క

రోన కు చయినాపుట్టిల్లు; రోత పుట్టు

తీరు కోవిడ్ నయింటీను పేరు పొందె

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

3

రెండువేలపందొమ్మిది చండ వత్స

రాన పుట్టెగనుకయిది రాణకెక్కె కోవిడునయింటిననుపేరకుళ్లపొడిచి

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

4

మనిషినుండి మనిషికిదిమార్పుచెందు

తుమ్ము,దగ్గుల తుంపర్ల తునుకలంటి

భయము కలిగించెను కరోన పాట్లు పోట్లు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

5

జగము ల వణికించుచు తాను చంపె నారు

వేల మంది సహోదరవేత్తృతముల;

తొందరగ కరోనాకును బొందపెట్టు;

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

6

ఈ మహమ్మారి చేరెనా "నిటలి" నందు

మూతపడె విద్య; గొంతులు మూతపడె

మూతపెట్టె నార్థికమున్ సమూలముగను

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

7

స్పానిషఫ్లూ గతమ్మున చంపె నయిదు

కోట్లమందిని; దానినే నిట్లు తలవ

గజగజవణుకు వచ్చెను కరుణ గావు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

8

చేతులు కడుగమనుచును చెప్పు వారు

నేటికి నిరు పేదలయిండ్ల నీరు సబ్బు

లేదను నుడిని మరచిరి; లీల చూపు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

9

స్థూల దేశీయోత్పత్తి నేడు శూలమయ్యే

వినగ ; రెండు నుంచి నొకటి కిని పడెనట

నాదు దేశమును తలవ ఖేదమయ్యే

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

10

తాను చూడగ వెంట్రుక లోన నవశ

తపరిమాణము కలది; వెతలకు నేడు

వందల యెనభై కోట్లు దువాళియైరి

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

11

మనదు ఈశాన్య రాష్ట్రాల జనులు చయిన

పోల్కినుందురు; వారినిపొమ్మనుచును

వెలినినుంచుట భావ్యమా? విన్న బాధ;

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

12

నాగ పూరు ఆ స్పత్రిలో నలుగురకట

పారిపోయిరనుచు వార్త పాకె ; జనులు

తమ స మాజ బా ధ్యత వీడ ధర్మమగునె?

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

13

చేతులను దాటలేదు ఆ ఛిద్రఝరి క

రోన యనెడి మాట నిజము; ఆ మ్లానమైన

చేతు లగరోన దాటదు ; స్తుతిని చేతు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

14

జలుబు కుమరియు ఫ్లూకును చాల "యాంటి

బాడి "లు కలవు గాని ఈ బోడి కోవి

డుకును యాంటి బడిలులేవు ; సాకు మమ్ము

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

15

వృద్ధులకు బహు జ్ఞాన సమృద్ధులకు క

రోన బాధయెక్కువట; యారోగ్యమిచ్చి

మాదు పెద్దల గాపాడు ; వేదమయుడ !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

16

మనిషి కి మనిషి కిని మధ్య మనము ఆరు

అడుగు లకనీస దూరము అనుసరించ

భావ్యము కరోన కునదియె దివ్యపు నుడి

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

17

మాస్కులెదకు వలదుగాని మనముఖముల

పైన యవసరముజలుబు పసులమారి

మనలనాక్రమించినపుడు ఘన చరిత్ర!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

18

అవస రమయినప్పు డు మాస్కులవసరములు;

పోలొమని మాస్కు కొనుగోలు పోరు వలదు;

అవస రమయిన వారికి అందవలెను

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

19

మాస్కు రోజు కొకటిగను మార్చవలెను;

మాస్కు తీసివేసెడి వేళ మనము ముందు

భాగమునుముట్టకూడదు; భాగధేయ

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

20

చూచుటకు కరో న కిరీట రాచరీవి;

చుట్టు పా డి చే యు భాగాలు; మట్టు పెట్ట

వలెను చేతుల కడుగుచు పలు తడవలు;

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

21

మకుటమని కరో నాకొక వికలమైన

అర్థమున్నది; భస్మ సింహాసనమున

ఉన్న రాక్షస కిరీటమన్న సరియ;

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

22

వృద్ధ దంపతులను గెంటి వేసిరట-య

పార్టుమెంటులనుండి; ఓ పాప రాశి!

ఓ కరోన! ఎప్పుడు మము ఒదులుదువుర!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

23

గడప దాటని జనములు; గ్లాని చేత

కన్ను మూతపడని ప్రజ; కలల జంపు

జనులు; ఎప్పటి వరకు ఈ సంచలనము?

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

24

ఆనులైను పాఠములకు అనువయిన స

మయము వచ్చినట్లున్నది ; మాయ ! మాయ!

మాయను తొలగించుము తండ్రి; మధురభావ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

25

పారి పోయిర టఖయిదీల్ బందిఖాన

చెరల; నవ్వు వచ్చెను దేవ ! చెరయ కాదె!

నేడు సర్వప్రపంచము; నిత్యదేవ !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

26

సందటిని సడేమియగను సకటులు -నకి

లీల శానిటైజరులను పలువిధముల

నమ్ముచుంటిరి; హతవిధీ ! నమ్మితి నిను

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

27

వివిధ రోబోలతో పనుల్ వేగముగను

నేడు చైనా కరోనలో నెలకొనెనట

భళిర ! ఇదికదా యభివృద్ధి ; బంధుజనుడ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

28

ఈ కరోనాకు వైద్యములే జగమున

లేవు; ఒక్క నివారణ లెక్క తప్ప

జనులు దీని గ్రహించగ ఘనత కలుగు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

29

భక్తులెవరు లేకుండగ భద్ర దేవు

డైన రాముని పెళ్ళి ; కరోన ! ఎంత

వింత పని చేసితివె! మాదు గొంతు కోసి

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

30

మాత్రతోడటో కర తో విమాన యాత్రి

కులు కరోన టెస్టుల నుండి వెలికి పోయి

రకట ; ధర్మమె ఇది !? మన అనుజులకును? !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

31

సైన్యమందు కరోన సై సై యనుచును

సోకినదనువార్త యెదనుశోకమందు

ముంచి వేసెను; కా పాడుమంచితముగ

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

32

గుంపులుగనుచేరినచోట కంపురేపు

ఈ కరోనాదుష్టుడు కాన నెప్పుడుకలు

వకుడు గుంపుగుంపులుగను ; వంద్యులార!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

33

కాళహస్తిలో నీపేర కనుల పండు

వుగను హోమము చేసిరి; జగము కొరకు

ర క్ష సేయుము విష్ణుడ ! రక్తితోడ

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

34

గాలిలో మూడు గంటలు హోలిచేసి
ప్లాస్టికు పయి రెండు దినముల్ పల్లవించు
ఓ కరోన భూతమ! నీకు శోకమెపుడు?
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

35

బాధితుల దాకుటకె కాదు; పలకరించి
తలచుటకు వణుకులు పుట్టె; తల్లి! ఎంత
పనిని చేసితి వి కరోన బంధకేశి!
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

36

తనశరీరమును కరోన హననమునప
రీక్ష నిలయము చేసిన రక్షణ సతి
జెన్ని ఫరుకుకృతజ్ఞతలెన్నొ యిత్తు;
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

37

మాస్కుల వెనుక హాస పు మౌన బాధ
ఇంకనెన్ని దినమ్ములు ఈజగమ్ము
అనుభవించవలెన్ దేవ! ఆత్మస్తుత్య
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

38

వైరసువ్యథ సోకిన వ్యక్తి యొకడు
ఆసుపత్రిలో చేరుటకడ్డగించె
నకట వలదు వలదు ఇట్టి అరుదుచర్య;
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

39

జరపదిలమను మాటల సవ్వడులవి
నలుగడల వినబడుచుండె; వెలుగు
చూపి కాపాడు మమ్ములన్ సూర్యదేవ !
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

40

బిడ్డ లెట్లున్నరోయని బిడియ పడుచు
నిటలిని తలచుకొను బాధనటమటమవు
తల్లి కన్నీటి బాధకు దారివగుము
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

41

నేడు ప్రపంచయుద్ధాల దాడి మించె
ఈ వికారి కరోన; ఎన్నెన్ని చెప్పి

మాదు బాధ వెల్లడి చేతు మాన్య ! ధన్య!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

42

మందులేని కరోనాకు మంది దూర

మొక్కటే మందు; నలుగురికొక్కడుగను

సంచరించుట మేలు మా జగములకును

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

43

మోది జనతకు కర్ఫ్యూ సమ్మోదమనిరి

అందరునది పాటించగ బొందపెట్ట

వచ్చు ను కరోన కు ; జయహో వంద నీయ !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

44

మోది సంకల్ప సంయమనాదులు జన

తకు నగలుగనిచ్చిరి ; యుపద్రవమునందు

వాటిని ధరించగ జనత వంద్యమగును

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

45

వార్తలన్నిటిన్ నమ్ముచు ఆర్తులగుట

వెర్రితనము ; విశ్వసనీయ వేదికలను

నమ్మువాడు ధన్యుడగునునవ్వ భావ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

46

తిరుమల గుడి ని మూసిరి; బరువుతోడ

మనము స్వామి పాదమ్ముల మందిరమును

చేరె; శీఘ్రమె తొలగించు చీడ పీడ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

47

చాపకిందనీరువలె పాపరాశి

యగు క రోన పాకెను జగ మంతట దయ

చూపి మమ్ముల కాపాడుసూర్యదేవ !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

48

దగ్గు తుమ్ము తుంపర్లిక తగ్గు గాక

విశ్వమందు అందరుశుభ్ర వేషులగుచు

అగుదురారోగ్య వంతులు ; అస్తు అస్తు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

49
కొత్తకొత్తపదాలతో చిత్తు చేయు
కోవిదు విలయకారిణి; వేవిధముల
శి క్ష క్వారంటెయిను పొంది శీర్ణమగుత
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము
50
తేలికగ కరోనను నేను తీసి వేయ
లేను; కార్చిచ్చుగ నెదల కానలనది
కాల్చి వేయుచున్నది ; నీకు ఘననతులివె
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము
51
పత్రికలు వాహికలు ఈ వి పత్కరస్థి
తి ని నియంత్రణ పాటించి ఘనత నంద
వలెను; ఆరోగ్య శాఖల వార్త నిజము;
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము
52
బాధితుల పేర్ల ప్రచురణల్ పత్రికలను
వలదు; ఊహలును వలదు; వలను వేసి
నది కరోన; నివారణ పదిలమౌను
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము
53
ప్రస్తుతము రెండవ దశలో బారతమ్ము
నడచుచున్నద ని ఘనులు నుడివి రి; ఎద
భవిత తలచుచు కుంగెను ; వివిధ వేష!
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము
54
స్వీయ నిర్బంధముకరోన చితికి వేయు
మొదటి మెట్టు; నాదేశీయు లెదను దీని
నాట నాదేశము సు రక్ష వీటి యగును
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము
55
పరుగు పందెములో దాటె చిరు కరోన
ప్లేగు మరియు స్మాల్పాక్సుల వేగములను
ఎన్నడో దీనికి ముగింపు? వెన్నదొంగ !
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము
56
ఇంటి వద్దపనికి నేడు ఇంటి నెట్టు

భారము పెరిగెను ; డిమాండు పాటి యయిన
బ్యాండు విడ్తు లేదని యొక బాధ వార్త
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

57

శుభ్రతది ముఖ్యమయినది; శుభ్రతమన
మందు ; మేనుపై పరిసరమందు వలయు;
దీని పాటించగ కరోన తెగులు పోవు;
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

58

పార్లమెంటుకుకూడ గాభరకరోన
హత విధీ ! ప్రపంచ మ్మునణువణువును
నీదయను చూపి కాపాడు నిత్య దేవ !
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

59

కొనెడి గోలలు ;కొను గోలు కోరలందు
పెరిగె; సరుకుల నిల్వలు పెంచు కాంక్ష
పెరిగె; ఏమౌనో తుదకును స్మరణభయము
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

60

రోబొ శా నిట్టై జరుజల్లి రోగముల ని
రోధకమగుచున్నది కొన్నిశోధనాల
యముల; భళిభళి ! సాంకేతికముకు జయము
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

61

కనబడని శత్రువుపయి సకల జనతయు
కర్ఫ్యు పాటించుచున్నది కరుణ తోడః
మాదు యత్నము విజయపు మంగళమ్ము
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

62

కలి"వి డి" గను మేము సలుపు సకల పు సమ్మె
ఈ కరోన మూలమ్ములన్ ఎన్నటికిని
కనబడకచేయవలయుర ! కవన బంధు!
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

63

పసుపు తినగ కరోనలుపారిపోవు
ననుచునొకడు; లవణజలమునకరోన
తగ్గుననుచుచెప్పెడి మాటలెగ్గు చేయుః

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

64

ఒక్క దగ్గులోన వయిరస్ లిక్కడక్క

డకదిలి యుసురుల్ తీయును; మొకము చేతి

దగల గ కరోన వ్యాపించు ;తాక వద్దు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

65

స్థానికవ్యక్తికి కరోన సంక్రమణపు

వార్త గుండె కలచివేసె; వలదు వలదు

మాకు మూడవ దశ; ఘన మాననీయ

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

66

నేడు జగము గంభీరపు జీడు భూమి

కలత పొందె ; నిశ్చింతల కాలమెపుడు

మాకు వచ్చు? నారాయణ! మంత్ర వేష !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

67

మనదు జీర్ణవ్యవస్థలో మాటు వేయు

వరకును కరోన తన ప్రభావమ్ము చూప

దట హతవిధీ ! నమస్కార దళములివియె!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

68

ఈ కరోన దెబ్బకు సిరియా కలకల

మాగిపోయె ; నంతట ఘన మౌన ఘోష

లాకు డౌన్ ; దండమిదియె నీ సోకులకును

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

69

మన సమాజ హితమునకు మనము నేడు

తప్పక గృహనిర్బంధపు దారి లోన

నడవవలయునదియె రక్ష; నమము నమము

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

70

సేవ చేసెడి వారికి చిత్త శుద్ధి

తోడ చప్పట్లు కొట్టుట తుష్టి పుష్టి

పెంచు నాగరికతకును ప్రియ వదాన్య!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

71

అంతటను మూసి వేతలు; అంతరంగ

వీథి బాహ్యవీథిని మూసి వేత: మూసి

వేత; ఓ కరోనా చాలు వెతలు మాకు;

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

72

ఇల్లు కదలని జనములు ; ఉల్లములను

దాటని నుడులు ; తెలియని తనము ఎదను

పిండుచున్నది; కావుము పేద జనుల

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

73

రాష్ట్రముల దేశ సరిహద్దుల్ రాక్షసపు క

రోన దెబ్బకు మూసిరి; రోత పుట్టె

ఓ కరోన రాక్షసుడా ! నీ సోకు చాలు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

74

మా స్కు లు ధరించి పిండముల్ మా జనములు

పెట్టు చుండిరి; ఇటువంటి పీకులాట

లెన్ని ఇకపైన చూతుమో ! వన్నెకాడ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

75

కనివినీయెరుగని యజ్ఞ గానమిద్ది;

మూడవ ప్రపంచపు యుద్ధ గోడు ఇద్ది;

కనబడని శత్రువులతోడ కలత ఇద్ది;

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

76

ఒక్కరికొరకు నందరు; మొక్కవోని

ఓర్పుతో నందరికొరకు నొక్కరుండు

ఇదియె మననినాదమ్ము ఓ ఇంగితజ్ఞ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

77

పది దినములలో పల వేయి పడకలుగల

యాసుపత్రి చైనాలో సంభాసమైన

తీరు యాదర్శమయినది; తీర్థ కరుడ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

78

కృత్రిమపుమేధ స్మార్ట్ ఫో న్ చిత్రితములు

ఘనపు బిగ్ డేటలు కరోన కట్టడికిని

వాడు చుంటిరట భళిర ! వందనీయ

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

79

బితుకుమను యిల్లు యిరుకుల బతుకులకుక

రోన నిప్పు పెట్టినది హైరాన తోడ;

భయము తాండవమాడెను బంధుబంధు!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

80

ఆ యి రాను యి టలిదేశహానులవ్వి

మనకు పాఠ్యపుస్తకములు మరువకూడ

దెన్నడు నివారణలచర్య; సన్నుతాంగ

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

81

లాకు డౌన్మూసివేతలు చీకు చింత

తొలగ జేయుటకు; కరోన దోషశాంతి

కొరకు; పాటించు వారలు గొప్పవారు;

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

82

అది యొక సమాజ బాధ్యత; అడ్డు పెట్టు

విజ్ఞ త; కరోన లాక్ డౌన్ వి విధ హిత కృత;

బంధముగనెంచకది యను బంధ వర్ధిః

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

83

కూరగాయలధరలవి ఘోరముగను

పెంచిరి జనులు కొందరు; పెంచు బుద్ధి

సార్థ బుద్ధి; మానుకొనుడు; సగుణ నమము

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

84

మాస్కు ధర పెరిగినదని మన్యపు యువ

కుడొక డు తనదు మోముకు కూర్చె మోదు

గుకళ మాస్కును; భళిభళి సకల సహిత !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

85

ఎక్కువగ జనులిండ్లలోఈసమయము

నందు నుంటనంతర్జాల మందు కుంటు

తనము వచ్చుచున్నదట; సదానమామి

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

86

వైర సునుబో లెడి వదంతి ఘోరమయిన

మానసిక బాధ పెంచును; మౌన ఘోష

పెంచు; వలదువదంతి ఓ సంచితాంగ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

87

బతుకుటకు బతికించుట పౌరులయిన

వారిధర్మము; లాక్ డౌను మేర మీర

వద్దు; జాతి సంక్షేమము ముద్దు ముద్దు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

88

గుండె జబ్బు లకు కరోన పుండు పెట్టి

పిండి వేయు శరీరమున్; గుండె మండు

చున్నది కరోన ! చాలు నీ చిన్నతనము

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

89

శ్వాస కోశపు దాడితో జాతి హద్దు

తెంచెడి కరోన ! రాక్ష సీ ! ముంచివేసి

తివి భవిష్యత్తు; ఇక చాలు తీపి దాడి !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

90

వస్తువు ఉపరితలముపై వాసముండు

ఓ కరోన ! చేరితివి మా ఊహలందు

సతము ఇంకొక ఊసుల చాయ లేదు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

91

టొక్యొ లో యొలింపిక్సాగె; శక్యమగునె

యీ కరోన బాధలు చెప్ప ; నెన్ని చెప్ప

గలను? ! నీకు తెలియనివె !? కరుణ శరణ!

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

92

కొవిడు బాధాతప్తులకొర కు ఘన జనులు

తమ విరాళాలనిచ్చిరి ; ధన్యతములు

వారలు శుభములను బొంది వరలు గాక !

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

93

మీరు మాయింటికిని వద్దు; మేము మీ గృ

హమునకును రాము అని చెప్పు హనన వాక్య
మద్య తన కాలమందున నందమయ్యె
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

94

మోడి నేడు కమాండరు ; ఓడి పోని
జనులు సైనికులు కరోన ఖనన యుద్ధ
భూమిలో జయముమనదే భూరి వంద్య!
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

95

కళ్లు తిరిగి పడిన వాని కనికరించు
దిక్కు లేదను వార్త యే దిక్కు మొక్కు
లేని మానవతకు ఋజువైన పథము
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

96

ట్విట్టరున వచ్చిన వినతుల్ కట్టు బాటు
తోడ స్పందించి నెరవేర్చు దొరకు కేటి
ఆర్ మ హా శయునికి వందనార్చనములు
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

97

ఆ కురుక్షేత్రయుద్ధము అష్ట పూర్వ
దశదినములుండెను కరోన దాడి ఇరువ
దొక్క రోజులనుచు మోడి నొక్కి చెప్పె
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

98

ఏ పరీక్షలు వ్రాయకనెందరెంద
రో కరోన కాలమున వీరులుగ జయము
పొందుచున్నారు. చదువుల పోరు లేదు
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

99

ఇంటి పట్టున ఉండి వంటింటి పనులు
ఇంటి పనులు భర్తలు చేసి ఇంతులకును
ముదములిచ్చు వార్త కరోన పదనిసలుర
నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము

100

రాజు పేద తేడాలేదు ; రక్త బంధ
మసలు లేదుకుల మతసమసనలేదు
ఈ కరోన సోషలిజపు ఎరుపు నలుపు

నమము ధన్వంతరీ వైద్యనాథ !నమము